Regd No. M. 3813

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవారజాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను ● స్వభాను ఆశ్వయుజ ● గురువారము ● సంచిక ౭౮

మదరాసు నగరముపై విమానాల దాడి

బెంగాలుపైకి శత్రువిమానము రాక

ఇటలీ యుద్ధంలో భారతీయ రాష్ట్రాల సంస్థానాల సేనలు

ఇంతవరకు విదేశాలలో పోరాటములలో భారతీయ సేనల త్యాగాలు

అక్టోబరు ౧౫,౧౬ తేదులలో నానా నగరములనుండి వచ్చిన వార్తలను బట్టి యుద్ధగతిని సంక్షేపముగా ఇచ్చుచున్నాము

* * * * * * * * * * * * * * * *

ఇండియా

ఇండియాలో అక్టోబరు ౧౨ తేదీన బెంగాలు తూర్పు భాగపు సరిహద్దునకు ఒక జపాను విమానము ఎత్తునెగిరి వచ్చెను. దానిని బ్రిటిషు వారి విమానములు ఎదిరించి కొట్టగా అది దెబ్బతిని పోయెనని అధికారులు ప్రకటించినారు.

ఈ అక్టోబరు ౧౧ తేదీ రాత్రి మదరాసు నగరముపైకి కొన్ని శత్రువిమానములు వచ్చి బాంబులను వేసినవి. వాటివల్ల కొందరికి గాయములు తగిలినవి. నష్టమేమియు సంభవించలేదని అధికారులు ప్రకటించినారు.

* * * * * * * * * * * * * * * *

ఇపుడు భారతీయ సేనలు (సంస్థానాల సేనలతో సహా) కొన్ని ఇటలీలో యుద్ధమునందు పోరాడుచున్నవట. ఇపుడు ఇండియా సేనలో ౨౦ లక్షల మంది యున్నారనియు, ౫ లక్షలమంది విదేశములలో యుద్ధము చేసినారనియు, ఇట్టివారిలో పోయిన జూను నెలవరకు ౫౮,౦౦౦ మంది హతులైరనియు, ౧౩౦౦౦ మంది క్షతులైనారనియు, ౫౯,౦౦౦ మంది ఖైదీలుగా తెలియవచ్చెనని ఒక అధికారి తెలిపినారు.

ఆసియాఖండపు ఆగ్నేయభాగమంతటను ఉండే బ్రిటిషు మిత్రమండలి సేనలకు సర్వాధికారిగ నియుక్తుడైన లార్డు లూయీ మౌంట్ బ్యాటన్ గారు ఇపుడు క్రొత్త ఢిల్లీలో అమెరికను సైనికాధికారులతోను బ్రిటిషు సైనికాధికారులతోను సంభాషణలు చేయుచున్నారు. అవి రహస్యముగ జరుగుచున్నవి. ముందుజరుగవలసిన యుద్ధచర్యలను గురించి వారు ఆలోచించుచున్నట్లు అనుకొనవచ్చును. ఈ రకముగ చేసికొను నిర్ణయముల ప్రకారము భూమి మీదను, సముద్రము మీదను, ఆకాశమందును యుద్ధమును సాగించుటకు ఏర్పాటులు చేసెదరు.

ఇటలీ

ఇటలీలో అమెరికావారి సేనలు నేపిల్సును ఆక్రమించిన తర్వాత కాపువానగరమును పట్టుకొనుటకు ఉరకగొప్పవిజయము. ఈనగరము నేపిల్సునకు ఉత్తరమున ౧౫ మైళ్ళ దూరమునున్నది. ఈ నగరము అమెరికనులకు చిక్కుటవల్ల వాల్చర్నో నదియొక్క దక్షిణపు ఒడ్డు సముద్రముదాకా వశమైనది. ఇప్పుడు జర్మనులు రోము నగరమునకు దక్షిణమున వోల్చర్నో నదికి ఉత్తరమున ౧౨ మైళ్ళ దూరమునందు గస్టాలో నొకటి గస్టావెట క్రొత్త రక్షణస్థానములను ఏర్పరచుకొని పోరాడవలసివచ్చినది. రోమనగరములో యుద్ధము వల్ల అజితకులు వారికి శరణముగుచున్నది. ఇది రోమువారు అమెరికనుల సేనలకు చిక్కుటవల్ల కలిగినది. కాపువానుకూడ పట్టుకొనినవి, ఇక వోల్చర్నో నదికి దక్షిణమున ౭ మైళ్ళలో నున్నది. బెనివెన్టోకు ఈశాన్యమున ౭ మైళ్ళ దూరములో నున్న పాన్టో నగరము కూడ అమెరికను సేనల వశమైనది. దీనితో సముద్రము వరకుగల వోల్చర్నో నది గట్టుభాగమంతయు అమెరికను సేనలకు ప్రాంతములో కైవసమైనది. ఇప్పుడు వోల్చర్నో నదియొక్క దక్షిణపుగట్టున అమెరికను మిత్రమండలి సేనలును, ఉత్తరపుగట్టున జర్మను సేనలును పెద్ద పోరాటమునకు సన్నద్ధములగుచున్నవి. ఇక్కడి పోరాటము రోము పోవుదారికి అడ్డువచ్చుచున్నది. ఇక రోము నగరములోనికి వెళ్ళుదుమన్నవట

మధ్య ఇటలీలో దక్షిణపు అపెనైను కొండలలో పోరాడిన జర్మను సేనలు ఇపుడు వాయవ్యదిశకు పోవుచున్నవి ఇక్కడ సాగుతూర్పు అమెరికన్ మిత్రమండలి సేనల వశమైనది.

ఈ ఇటలీ తూర్పుభాగమందు బ్రిటిషు సేనలు టెర్మోలిలో క్రొత్తగా సేనలను చేర్చిన తర్వాత దానిచుట్టునుండు ఎత్తుభూములను అనేకములను పట్టుకొని కమ్పొబాసో నగరముతో అదే పట్టణమును గాంబాటెసాఅను పట్టణమును కూడ పట్టుకొనినవి. అవి టెర్మోలినుండి బెనివెన్టోనగరమునకు పోయిన ఇంతకుముందే బెనివెన్టో నగరానికి ౫ మైళ్ళ ఈశాన్యమునందు పాన్టివరకు అమెరికనుల సేనలు చేరినట్లు తెలిపియుంటిమి.

రోమనగరములో ముసోలినిగారు క్రొత్తగా ఏర్పాటుచేసిన రిపబ్లిక్ ఫాసిస్టు ప్రభుత్వము మంత్రులు తమ కార్యాలయములతోకూడ ఉత్తరమున మరొక పట్టణానికి వెళ్ళుటకు ఏర్పాటులు జరుగుచున్నవట.

రోమనగరములో ఉండే పోపుగారు ఇపుడు ఖైదీగా నున్నట్లు బడాగ్లియోగారి ప్రభుత్వాస్థానమునుండు రేడియోలో అక్టోబరు ౧౩ తేదీన ప్రకటించబడినది.

దోదెకనీస్ దీవులు

ఈదీవులలో 'కాస్' దీవియందు అక్టోబరు ౩ తేదీ నడిచినవి. అక్కడ బ్రిటిషు సేనలను ఇటాలీయను సేనలను కలిసి వాటితో పోరాడినవి. తరువాత జర్మనులు ఆదీవిని ఆక్రమించినట్లు ఇవరలో ఒక వార్త వచ్చియుండెను గాని ఇపుడింకను పోరాటము ఆదీవియందు సాగుచున్నట్లు చెప్పుచున్నారు. ఆవే దోదెకనీసు దీవులలో చేరియుండు లెరోసు, సామోసు అను దీవులను జర్మనులు ఆక్రమించుటకు యత్నించుచున్నారు. ఈదీవులు చేరియున్న ఈజియను సముద్రప్రదేశమునకు తమకు ఆధారము ఉండవచ్చుననుటతో జర్మనులు చాలా పట్టుదలతో ఈదీవులకొరకు పోరాడుచున్నారు బ్రిటిషు సేనలును అమెరికను సేనలను బాల్కను దేశాల మీదికి దండయాత్రచేయుటకు తగినవోటులుగను చెప్పబడుచున్నవి

కాస్ దీవికి ఆగ్నేయమునసుండె పెద్దదూరమందు ౫౦ మైళ్ళ వైశాల్యముగలిగి ౬౦౦ మంది జనసంఖ్యగల నైరొస అను ఇటాలీ దీవిని జర్మనులు ఆక్రమించుటకు యత్నించగా బ్రిటిషు మిత్రమండలి వారి సేనలు వాటిని తరిమివేసినవి.

ఇపుడు బాల్కను ప్రదేశమునుండి జర్మను సేనలు తొలగించివేయబడుచున్నవని ఏదో ఒక వార్త వచ్చినది.



గోలకొండ పత్రిక

సర్వధారి సం॥ర ఆశ్వీజ బ॥ ౧ గురువారము

మన పశుచికిత్సాశాఖ

మన దేశములో పశువులు వృద్ధి యగుటకు మారుగా క్షీణించుచున్నవనియు అందుచేత పాడిపంటలుకూడా చాలా తక్కువైనాంది దేశ దారిద్ర్యమునకు ప్రజల ఆరోగ్య క్షయమునకు కారకము లగుచున్నవనియు తెలిపినాము.

మన రాష్ట్రములో పశుచికిత్సా శాఖ (వెటరినరీ) అనునదికలదు. దానిపైన అగుచున్న వ్యయము కట్టకడపటిది. బజెటులో దానిపేరు కడపటవచ్చును. ఈ సంవత్సరము బజెటులో దానికి గాను ౬ లక్షలు ప్రత్యేకించి యుంచినారు. ఈశాఖలో చిన్నవైద్యులు పెద్ద వైద్యులుకలరు. ఈశాఖవారు మందులు మాకులు వాతలు సూదిమందులు ఇచ్చుచుందురు. వ్రణచికిత్సలుకూడా చేస్తారు. ప్రతిసంవత్సరం శిక్షణపొందిన వైద్యులను నియమింతురు. కొన్ని జాతరలకు అధికారులువెళ్లి మంచి పశువులకుబహుమానా లిచ్చివత్తురు. అప్పుడప్పుడు పశుప్రదర్శనాలుచేతురు. అఖిలభారత పశుప్రదర్శనాలకు రాష్ట్రములోనిమంచి మంచి ఎద్దుల అవుల తీసుకొనిపోయి బహుమానాలు తెచ్చుకొంటారు. అంతా బాగున్నదికాని విశేష భాగము ప్రదర్శన మాత్రముగా కినబడుచున్నది. ఈ విధముగా చెప్పవలసి వచ్చినందుకు విచారపడుచున్నాము. గ్రామాలలోని ఇంచుమించు నూటికి ౯౦ మందికి పశు చికిత్సాశాఖ ఒకటి కలదని తెలియదు. పశుచికిత్సా శాఖవారు గ్రామాలలో విరివిగా సంచారము చేయుటలేదు. చేసినను ప్రజలను ఆదరముతో విచారించుట కానరాదు. ఈశాఖలో ఇంగ్లీషు ముక్కలు కూడా ఏ బి సీ డీలు కూడా రాని తాలూకా అధికారు లున్నారని వినుచున్నాము. పెద్ద గాఫ్‌దౌర కాలములో మిలిటరీవారిని కొందరిని ఈ శాఖలో చేర్చిరి. ఆ మహానీయు లిప్పటికిన్ని విభాజమానులైయున్నారు. వారు పశుచికిత్సా శాస్త్రిలు అభ్యసింపలేదు. వారికి ఈశాస్త్రములో సనదులు లేవు. తాలూకాలలోని చాలామంది అధికారులు టీకాలు తీయువారే. చాలామంది ఇంజెక్షనులు తీయరనియు నరాల ఇంజెక్షనులు జిల్లా అధికారులే తీయుదురనియు వినుచున్నాము. పల్లెలలో పశు రోగాలు అంటు జాడ్యములు దొమ్మ, ముసరు, గాలి, పెద్దరోగము, కుంట్లు, మున్నగునవి వ్యాపించితే తాలూకా వైద్యులను పిలిపించితే కొన్ని ప్రాంతాలలో వారు సూదిమందులిచ్చుటలేదనియు మావద్ద తగిన మందులు లేవనిరనియు మాకు వార్తలు వచ్చియుండెను. పెద్దరోగము (రైండర్ పెస్ట్) అనునది కలరావంటిది అది తగిలితే పశువు చచ్చేదినిజము దానికి మంచి సూదిమందును కనిపెట్టినారు. దాన్ని ఒకమారు ఇచ్చిన పశువుల జీవితములో ఆ రోగము ఇక రాదని స్పష్టమైనది రాష్ట్రములోని ఎద్దులకు అవులకు దున్నలకు బర్రెలకు అన్నింటికిని ఈశాఖనుండి ఈ రోగము యొక్క నిరోధకాకిగాను సూదిమందులను (ఇంజెక్షనులను) ప్రభుత్వమువారు ఎందుకిప్పించరు.

ప్రతి చిన్న విషయానికిగాను తాలూకా అధికారిని లేక జిల్లాఅధికారిని రప్పించుటకై ఉర్దూలో “దరఖాస్తు”ను ఇచ్చుకొను నంతటి తెలివి మన రాష్ట్రిం రైతులకు వచ్చినదా? వారు తమ మాతృభాషలనే ఎరుగరు. ఉర్దూలో ఏమివ్రాస్తారు. మాతృభాష నెరిగినవారు తమభాషలో వ్రాసుకొనిన ఆ వినతిపత్రాలు బుట్టదాఖల్ అగును. మరి పశుచికిత్సాశాఖవారే ప్రజలు పశువులకుసులభముగా చేసుకొనుచికిత్సలను ముల్కీభాషలలోవ్రాసి ప్రకటించి రైతులకు ఉచితముగా ఎందుకు పంచిపెట్టరు? ఎంతవరకైతే రైతులభాషలో ప్రచారముకాదో అంతవరకు నిర్మాణ కార్యక్రమమంతయు తెల్లేసుగునుపోషించినరీతిగా నుండను. ఎంతవరకైతే అధికారులు ప్రజభాషలో బాగామాట్లాడ నేర్వరో ఎంతవరకు తాము ప్రజల సేవకులమని భావింపరో అంతవరకు వారికిచ్చు జీతమంతయువండుగ! మన ఉద్యోగులు సార్వే స్వీడక్నునుడివచ్చిన వారుకారు. వారిలో ఏకొందరో తప్ప తక్కినవారు ముల్కీలే లేక ఏదోవిధముగా ముల్కీసనదులు పొందినవారే కదా. ముల్కీలకు ముల్కీభాషలలో ఏదైన ఒకటిరాదెందుకు? ముల్కీభాషలలోవారు కట్టతేరిట్లు వారివద్ద సనదులున్నవి కాని వారి ముల్కీభాషకు వారేభాష్యం వ్యాఖ్యానం టీక చెప్పవలసియుంటుంది!

మనకు లభించిన ౧౩౫౦ ఫ (ఇంతవరకు తుదినివేదిక అదే) నివేదిక ప్రకారము ౧౩౫౦లో ౧౭౩౬౮ పశువులు అంటురోగములనుండి, ౮౩౭౯ ఇతర రోగాలనుండి చచ్చెననియు అంతకు పూర్వం సంవత్సరములో ౧౦౯౦౮ అంటురోగాలతోను, ౫౧౩౩ ఇతరరోగాలతోను చచ్చెననియు తెలిపినారు. ఇది వృద్ధికరముగా ఉన్నదని స్పష్టమేకదా! రోగాలు వృద్ధిపొందితే ఇక ఈశాఖ ఏమిచేసినట్లు? పశువులచావులలో పెద్దరోగముచేతనే ఎక్కువపశువులు చచ్చినట్లుచూపినారు. అందుచేతనే రాష్ట్రములోని వ్యవసాయ పశువులన్నింటికి ప్రభుత్వమువారు నిరోధకపు సూదిమందులను ఇప్పించవలెనని మేమభిప్రాయమిచ్చుచున్నాము.

పశుశాఖవారు ప్రత్యేకముగా ఏటేట నివేదికను ప్రచురించుచున్నారు. వారి తుదినివేదిక ౧౩౫౦ ఫసలీది. తక్కిన వింతవరకు ప్రకాశమానము కాలేదు. (ఇది కొత్తసంగతికాదులెండి) అనివేదిక ప్రకారము మనరాష్ట్రములో ఎన్ని పశువైద్యాలయాలున్నవో తెలియచెప్పుటలేదు వైద్యులసంఖ్య మాత్రము తెలిపినారు. సహాయాధ్యక్షులు ౬ మంది, పర్యవేక్షకులు ౧౬, సహాయపశువైద్యులు ౯౭. వారి సహాయకులు ౬౫, ఇతరులు ౧౬ ఈవిధముగా మొత్తము ౧౯౭ మందికలరు. వీరిలో ఎందరు సనదులుకలవారు, ఎందరికి ఇంగ్లీషువచ్చును, ఎందరు బ్రిటిషిండియా ట్రెయినింగు పొందినారో యావివరాలు ముందు నివేదికలో తెలిపితే అనుగ్రహంగావుంటుంది. ఈశాఖపై మెంతవ్యయము చేయుచున్నారో ఈనివేదికలో తెలుపలేదు. దానినికూడా ముందు నివేదికలో తెలుపుటబాగుండును.

హైదరాబాదులో బెంగాలుమంత్రి పాకిస్థాన్ ప్రచారం

హైదరాబాదు (దక్కన్) నగరంలో ఆక్టోబరు౭తేదిన బెంగాలుప్రభుత్వపు నంబు ఇప్పుడు విద్యాశాఖమంత్రిగవున్న తౌమిజుద్దీన్‌ఖాన్‌గారు మాట్లాడుచు ఎక్సిరాజకీయవ్యవస్థను భారతదేశ పరిపాలనకొఱకై చేసినను దానిలో ముసల్మానులకు తగిన స్థానముండదనట్లు చూడవలెననిరి. కాంగ్రెసువారులు పాకిస్థాను సిద్ధాంతమును ఒప్పుకొనినగాని ఒడంబడికకుదరగలదని జిన్నాగారు చెప్పినమాట నేవారు జ్ఞాపకముచేసిరి. పాకిస్థానుయొక్క ఇతర ప్రాంతములను, హిందూస్థానుయొక్క ప్రదేశముల పరిహద్దులనుతరువాత నిర్ణయించుకొనవచ్చునని తౌమిజుద్దీన్‌ఖాన్‌గారు చెప్పిరి.

ఇప్పుడు ఎక్కువ పండించండీ అనే నినాదాన్ని ప్రభుత్వమువారు చేయుచూ చేయించుచున్నారు. ఆనినాదానికి పశువృద్ధి ముఖ్యావసరము. పశువుల వృద్ధిచేయండి. పాడివృద్ధిచేయండి అనేనినాదాలున్ను అవసరమని తెలుపుచున్నారు. పశువుల చికిత్సాశాఖపై వ్యయము చాలాకొద్దిపాటిదే అనవలెను. ప్రతితాలూకాలో కొన్ని వైద్యాలయము లుండవలెను. పశుచికిత్సలను విరివిగా చేయవలెను వాటికి మందులను చాగాతెప్పించి రైతులకు అందింపవలెను. మేలైన శిక్షణపొందిన గట్టివైద్యులను (ముల్కీవైద్యులనే) నియమింపవలెను. రైతులు పసందుచేయునట్లుగా ఈశాఖ పనిచేయవలెను రైతు పసందుచేయకుంటే మరెవ్వరు పసందుచేస్తే బాగుంటుంది? వారికి పనికిరాకపోయిన ఈశాఖ ఎవరికిపనికిరావలెను. దొరల కుక్కలను, పోలీసువారి సవారీగుర్రాలను, నవాబులవిలాయతీకోళ్ళను, చాకలివారి రేవుగుర్రాలను, ఇట్టివాటికే చికిత్సలుచేసి మెప్పుపొందితే ఎక్కువపండించండీ అనేనినాదానికి సహాయముకాజాలదు.

పశుచికిత్సాశాఖవారుజీవదయా సంఘమునకును సాయపడుచున్నారు. కాన్ఫరెన్సులో మాంసభుక్కుల నాహారముకుగాను చంపిన పశువుల వివరణయేమనగా —

ఆవులు	౮౭౨౭౭
ఎద్దులు	౩౬౩౦౩
దూడలు	౦౦౬౮
దున్నలు	౨౧౧౭
గొర్రెలు	౮౮౪౪౪౨
పొట్టేళ్లు	౨౯౦౭౬

ఇవి లెక్కకువచ్చిన జంతువులు. అనగా ఇది సర్కారువారేర్పాటుచేసిన వధ్యశాలలలో తెగినవాటిలెక్క. కానివధ్యశాలకు పోకుండా తెగిన గొర్లు, ఆవులు మున్నగువాని లెక్కకు పరిమితిలేదు. ఇప్పుడు పశువులు బ్రిటిషిండియాలో పూర్వముకంటె మూడు నాల్గింతలు హెచ్చుగా తెగుచున్నవట. మనరాష్ట్రములో ఎట్లుతెగుచున్నవో ఇప్పటి సంగతి ఇంకా ౩-౮ ఏండ్లకుగాని మనకు తెలియరాదు. అయినా చాలా హెచ్చుగానే తెగుచున్నవి ఇది పశువృద్ధికి ప్రబల నిరోధకము. ఇట్టిదుచేత గోకాహిత ప్రచారము చేయుచున్నామని అనరాదు. ఎద్దులను ఆవులను వదలి ఇతరజంతువులను పుష్కలముగా మాంసభోజనులు భక్షించవచ్చునుకదా. అనియే అంటున్నాము పశుచికిత్సాశాఖ యొక్కప్రకాలములో రైతులకు దేశానికి ఎక్కువగా చాలా తోడ్పడవలసియున్నదని అభిప్రాయపడుచున్నాము

హైదరాబాదులో బెంగాలు బాలురకు ఆశ్రయము

కొందరలో హైదరాబాదు నగరమునకు బెంగాలునుండి ఒకవందమంది బాలురు రానున్నారు. వారలకుగురించి హైదరాబాదు ఆర్యప్రతినిధిసభవారు శ్రద్ధవహించెదరు. వారలకు బెంగాలీభాషలో విద్యనేర్పించుటకుకూడ ఆసభవారు ఏర్పాట్లు చేయుచున్నారు.

దసరా ఉత్సవములు

జోగిపేట

(ఒకవిలేఖరి) ౧౦-౧౦-౧౯౪౮.

స్థానిక ఆర్యసమాజ్ భవనములో ఉదయం ౬గంటలకు దేవయజ్ఞము భజనలు జరిగినవి మధ్యాహ్నము అచంలింగయ్యగారిగృహములో రఘుండా వందనము శ్రీమాన్ గోవిందరావుగారి కరకమలములచే చేయబడినది. ౩½గంటలకు సమాజభవనములో శ్రీమాన్ పం॥ రామాచార్యగారికరకమలములచే ధ్వజవందనము చేయబడినది. పం. రామాచార్యగారు ఓంపతాకమును ఎగురవేయుచు ఈ ఓంఝండా సర్వహిందువుల చిహ్నమనియు మరియు సర్వప్రాణులకు శాంతిమయసందేశమునిచ్చునదికావున హిందువులందరును ఓంధ్వజాగాను క్రింద నే ఉన్నతశిఖరమును కనుంగారమాయుమగాక యని ప్రబోధించిరి. ౪½గంటలకు ఊరేగింపు సమాజ మందిరమునుండి బయలుదేరెను. హిందువు లెల్లరు శాస్త్రోక్తశస్త్రధారులై (కాషాయవస్త్రు) గడియారపు కూడలిలో కలిసిరి. సుమారు రెండువేల జనసంఖ్యతో సీమోల్లంఘనమునకు వెళ్ళిరి. జోగినాథస్వామిగుట్టపైకి పోవుపదికి సంధ్యావందనముపైకపడున సమ్మిళిత సంధ్యాకార్యక్రమములు సాగిన పిమ్మట తిరిగివచ్చిరి.

...

సదాశివపేట

(స్వవి)

స్థానిక ఆర్యసమాజములో ఉదయము ౧గంటలకు బృహద్యజ్ఞము చేయబడి రఘుండాలో హనుమాగారింపబడె సాయంత్రం సమాజమునుండి ఊరేగింపు ఎప్పటివలె శస్త్రధారులైన ఆర్యులు బయలుదేరి సీమోల్లంఘనకు వెళ్ళిరి. ౮౦౦ సంఖ్యలో జెల్లెకప్పును వెంబడి స్థానిక పోలీసు మంత్రిపోలీసువిచ్చారి అధ్యక్షులై వెనుకముందు వీక్షించుచుండిరి. అట్లనే స్థానిక గిర్దావరు అశ్వారోహులైతమసేనతోసహా వెంబడించిరి. దసరా పండుగ వ్యవస్థా పర్యవేక్షణము జేయుటకు తహసీలుదారు, సర్కిల్ పోలీసు వచ్చుచుండిరి. ఊరేగింపు వెంబడి లింగాయతు సమాజమువారు తమవీరశైవ తరుణులతోసహా రెండువందల సంఖ్యతో భజనలు పాడుచు జయకారముల గావింపు ఊరేగింపు మిగులఆనందంగాజరుపబడి క్షేమముగ స్వస్థానము చేరుకొనిరి.

సదాశివపేటకు దసరాపండుగకు శ్రీ శ్రీ వెంకటేశ్వరరావు మంత్రిపదవిగారు నగరమునుండి ౧౦-౧౦-౪౮నాడు సాయంత్రం వచ్చియుండిరి. ౧౦-౧౦-౪౮ నాడు బజారులో వుండిన శ్రీపురమువారిబాడాలో శ్రీవారి భాషణాదికు స్థానిక ఆర్యసమాజమువారు ఏర్పాటుచేసిరి. ఆర్యశబ్దమునకేమియో వారువ్యక్తపరచిరి.

కొలనుపాక

(స్వవి) ౫-౧-౪౮

కొలనుపాకయందు ౮-౧-౪౮ తేది సాయం కాలము ౫గంటలకు విజయదశమి ఊరేగింపు బయలు దేరిరి. ఊరేగింపు ముందు హిందు ముస్లిం ఐకమత్యము వారు పాల్గొనియుండిరి ఊరేగింపు యందు మాహంపేలపుహెచ్చుగ జనము పాల్గొనియుండెను హిందూముస్లిం ఐకమత్యసూత్రాన్ని శ్రీ కనుమ్ల రామచంద్రారెడ్డిగారు మాట్లాడిరి.

*

కరవుకాలములో అన్న వస్త్రదానము

(ఒకవిలేఖరి) కొండపాక తాలూకా ౧౫౦, ౨-౧-౪౮

నేవల గ్రామములో విజయదశమి మహోత్సవసందర్భమున ప్రతిసంవత్సరముమాదిరి నే ఈ సంవత్సరమునూడా ఇప్పటి జాగీర్‌దార్ గారు మా॥రా॥రా॥ ఆక్కినేపల్లి జానకిరామరావుగారు ఇంచుమించు (౨౦౦) మందిపేదలకు అన్నదానము మరియు వస్త్రదానము చేసిరి. తిండికి కూడు, కట్టుటకుబట్టలేకరు ఇటువంటికరువుకాలములో పేదలయొక్క క్షుద్బాధను మరియు దారిద్ర్యమును ఎంతయో ప్రశంసనీయమైనది.

ఆంధ్రభవన నిర్మాణనిధి విరాళములు

[రూపాయిలలో]

నల్లగొండ-బస్సీలాల్ రతన్‌లాలు ౫౦

కొప్పోలు-చినపల్లి కొండలరావుగారు ౨౦౦ పోలానర్సయ్య వగైరా వర్తకులు౬౬, మారంపిచ్చయ్యవగైరా రైతులు ౫౦,

దేవరకొండ-గార్లపాటి నారాయణరావు౬౫ కాశీలింగం ధర్మయ్యగారు వగైరా౫౦, మునగాల హనుమంతరావుగారు (మారుకల్) ౫౦, వనపర్తి అంతయ్యగారు ౪౦, రాయనరసింహంగారు ౩౫, మారం నారాయణగారు ౩౦, గుడిదేవుల ముసలయ్యగారు ౩౦, పసికమూర్తి రాములు గారు౨౦, గార్లపాటి అచ్చయ్యగారు ౧౫,

కురుమపల్లి-కొరివిమల్లయ్యగారు వగైరా౭౧, పాలిశెట్టి గురవయ్యగారు౬౬, తంపయూర్తి పుల్లయ్యగారు ౬౫, సంబశివారెడ్డిగారు (మారుకల్)౫౦, కొరివివీరయ్యగారు ౨౫, అగతోట సాపయ్యగారు౨౦, భువనగిరి నరసింలుగారు౧౫, నాయనిపుల్లారెడ్డి (నుల్లేరు)౨౦

పైవిరాళములకు వందనములతో అందుకున్నాము.

మా. హనుమంతరావు.

బొజ్జం నరసింహ.

హైద్రాబాదు వైద్యశాఖలో సర్జనుగానైన ఖుర్షీదుహసన్‌గారు ఉపకారవేతనముపై ఉద్యోగము చాలించుకొనిరి, డాక్టరు వ్యాస్‌గారు డాక్టరు హైదరల్లీఖాన్‌గారి స్థానములో ఉస్మానియా వైద్యశాలా ప్రధానాధ్యాపకులైరి

* *

హైద్రాబాదునగరములో దసరాదినోత్సవము నాడు ఇంచుమించు ౩౦౦౦౦హిందువులు కిషన్‌బాగ్‌ జమునికి పండిత వినాయకరావు నరేంద్రజీగారల నాయకత్వములో నిజాముకత్తిశస్త్రధారులై ఊరేగింపు కాంతియుతముగాచేసిరి. పోలీసుచర్చ్ చాడీ దిట్టముగా నుండెను.

* *

డాక్టరువ్యాస్‌గారు ఇట్లు పత్రికాప్రకటన చేసినారు, స్త్రీలలో వైద్యప్రసక్తి తక్కువగా నున్నది. ముఖ్యముగా వారు నర్సులుగా పనిచేయుట అవసరము. స్త్రీలు ఎక్కువగా యీశాఖలో చేరవలెనని కోరుచున్నాను.

* *

నగరంలో ఒకవ్యాపారి రాజన్న అనువాడు పరిమాణాయుతలోనొటుకు చిల్లరయిచ్చుచు పట్టుపట్టుకొన్నందున కోర్టువారు ఆతనికి ౧౦౦లో॥ అపరాధం (జుర్మానా) విధించిరి.

* *

హైద్రాబాదులో ౩౦౦౦ రిక్షాలు తిప్పుచున్నవని హై. న్యూ. సర్వీసువారు లెక్కచెప్పుచున్నారు.

వ్యాపారస్థులకు లైసెన్సు నిర్బంధము

[ఒ. వి.]

దేవరకొండ తాలూకాలోనివగు గుడిపల్లి అను గ్రామపు పటేలుపట్వారీలు వ్యాపారస్థులను అనగా ప్రతిదినముమూటవేసుకొని పల్లెలపెంట చిల్లర అమ్మేవాండ్లనుకూడా లైసెన్సు కావలయునని కొందరపెట్టుచున్నారు. వారికి లైసెన్సుకేకక్తిలేనివారుకట్నాలసంవత్సరమునకుఏసోమామూలు ఇచ్చినపక్షే లేకున్న మీకువ్యాపారము ఎట్లుచేసెదరోఅని బెదరించుచున్నారు

.. ..

తెనుగు పంతుళ్లు కావలెను

ఈగ్రామములో సర్కారీ ప్రాథమిక పాఠశాలకలదు. అందు ఇద్దరుపంతుళ్లు కలరు. ఇక్కడ జనసంఖ్యా దాదాపు రెండువేల వరకు ఉండును. ఇక్కడి ప్రధానోపాధ్యాయులు ౧౨ సంవత్సరములనుండి ఇక్కడనేడన్నారు వీరికిన్ని వీరి చేతి క్రిందనున్న ఇద్దరు పంతుళ్ళకున్ను తెనుగురాదు. తెనుగు వారి మాతృభాషకాదు, వారికితెనుగు తే సరిగారాదు వారిమాతృభాష. తెలుగు రాకపోవుటమువలన తెలుగుసరిగాచెప్పలేరు పాఠశాలలో [౮౦] వరకు పిల్లలువత్తురు, పంతుళ్ళకు తెలుగు చెప్పరాకపోవటమువలన, ప్రజలు కాన్ట్ పట్టపెట్టించుకొనవలసి అగుచున్నారు. ఇదివరకుఒక క్లాసు బడిమూడా నియమించవలెను. ఇకరెంపునియమింపుచుకొనుచున్నాము, ఇకనైనా పెదఅడశెట్టపల్లి మరిగుచేల్లూరు, తానాదేవరకొండ, పాతకాలనీలలోనుండా ౬-౫ సంవత్సరములనుండి ఇష్టదీక్షగురు తెనుగునుంచిదే కావున ప్రభుత్వమువారు ఆంధ్రులను చేర్పించి తెలుగుపాఠశాలలు, పైపాఠశాలలో ఉంపుచారు.

విజయదశమి

స్థానిక ఆర్యసమాజములో హవనము వ్యాఖ్యానంతరం శ్రీ దిమ్మాల శివలింగం ఆర్యగారికరకములతో రఘుండారోహణానంతరము, బజా, భజనలతో ఆర్యసమాజమునుండి సుమారు అయిదువందలమందితో నిర్భయంగా జమ్మి వృక్షమువద్దకేపోయి అక్కడ జమ్మికి పూజానంతరము శ్రీఆంజనేయ దేవాలయముగుండా పట్టణంలో నాగంటలకు ఆర్యసమాజమందిరము చేరిరి.

వాచనాలయ వార్షికోత్సవము

పెద్దపల్లి (జాగీరు) ౩౦–౧౩–౧౩౫౨ ఫ

పెద్దపల్లిజాగీరులో పి. శంకరయ్యగారి ప్రోత్సాహమువల్ల వాచనాలయము గ్రామమార్వాడీ షాహుకార్లుగుమాస్తాలు వీరిసహాయమువల్ల ఒకసంవత్సరమునుండి దినదినాభివృద్ధిగాంచుచున్నది. అధ్యక్షులు యం.రమణారెడ్డిగారు బి.ఏ.యల్.యల్.బి కార్యదర్శి శ్రీయుత పి. శంకరయ్యగారు, గ్రంథపాలకులు హరినారాయణసింగుగారు, వాచనాలయమునందు ఒకసారకాలనవసుప్రమున్నారు

వాచనాలయము స్థాపించి విజయదశమివరకు సంవత్సరముకావచ్చినది కావున వార్షికోత్సవము జరుపనున్నారని తెలియుచున్నది. కావున గ్రామప్రముఖులు చేయూతసహాయమొసగి వార్షికోత్సవమున కొనసాగించి వాచనాలయమునకై పుస్తకములుమరియు పత్రికలసంఖ్యను హెచ్చించవలెనని ప్రార్థన.

హరిజన సేవకసంఘము

(ఖమ్మంమెట్టు)

గాంధీమహాత్ముని జన్మదినసందర్భమున ఖమ్మం హరిజనసేవకసంఘమునకు విరాళములువసూలు చేయబడినవి ముఖ్యముగా గెల్లాముత్తయ్య లక్ష్మీనారాయణగార్లు దేశోద్ధారకపాఠశాల బావికట్టుబడికొరకు రూ.౨౫ గెల్లాశేషగిరిరావుగారు డ్రిబుపాఠశాల రాబెంచీలకొరకు రూ ౫౦గుడుమర్ల కృష్ణమూర్తిగారు రూ ౬౦ కొమ్మిశెట్టి రోశయ్యగారు రు.౨౫ రామనారాయణగారు రు.౨౫ ప్రకటించబడినవి.

యల్లాప్రగడ కృష్ణమూర్తి.
ఆ॥ కార్యదర్శి.

హత్య

(ఓ.వి) కాశింపూరు,

నాగసత్తీతాలూకాలోనేనిక మూసపేటలో భీమిరెడ్డికొండగు బాలికను హత్యజరిగెను. రాత్రి కటికపికి ఎండినగుంటలో పారవేసినారు పిల్లతండ్రి పోలీసువారికి తెలియపరచ హత్యాకారకులెవరని గ్రామములోకొందరిని పట్టుకొనగా వారిలో తలారినాగన్న యనువాడు మహనంతప్పల్లప్ప మరియు పిల్లఅత్తచంపిరిఅని చెప్పెను.

ప్రస్తుతంప్పల్లప్ప కోడంగల్ తాలూక జైలులో వున్నాడు పిల్లఅత్తపారిపోయియున్నది.

జిబిలీ "ఆంధ్ర భవన" మెందుకు?

ఆంధ్రమహాసభాధ్యక్షా!

మీరును శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారును గత ఆంధ్రమహాసభ తీర్మానమునను సరించి "ఆంధ్రభవన" నిర్మాణమునకై చందాలు వసూలుచేయుచున్నటుల గోలకొండ పత్రికలో చదువుచున్నాము. మీయందున్న నమ్మకముచే కొన్నివేలరూపాయలు సులభముగా వసూలు కావచ్చును అయితే ఈ భవనవిషయమై అనేకమంది అనేకవిధముల ఊహించుచున్నారు. ఆంధ్రులు హైదరాబాదువచ్చినప్పుడు దిగుటకు అనువగుఇల్లులేదు, కనుక సత్రముగా పనికివచ్చునని కొందరనుకొనుచున్నారు. ఆంధ్రులు ఒకచోటచేరి వినోదముగా కాలముగడుపుటకు క్లబ్బువంటిది ఒకటిలేదు, కనుక ఈ భవనములో టెన్నిసు, బ్యాడ్‌మింటన్, బిలియర్డ్సు మొదలగువానికి యేర్పాటులేకాక పుస్తకాలయము, పత్రికాలయము మొదలగనవియుండుననియు ఆంధ్రులకుసంబంధించిన అన్నిసభలు, నాటకములు మొదలగునవి జరుగుటకుగూడ ఏర్పాటు ఉండవచ్చుననియు కొందరభిప్రాయపడుచున్నారు. పై ఆశయముల లో మీయుద్దేశ్యముకూడ అభిప్రాయమేమి, కనుక భవనము కేవలము ఆంధ్రమహాసభ కార్యస్థానముగానే ఉపయోగించబడునని కొందరూహించుచున్నారు. మీఅధ్యక్షతకాలములో పైకము పోగుఅవుతుంది. భవననిర్మాణముకాకు కనుక యే కాంగ్రెస్సుకో ఆపిఉపయోగపడునని కొందరనుకొనుచున్నారు. హైదరాబాదులో ఆంధ్ర బాలురకు ఇంతవరకు ఉన్నతపాఠశాలయైనలేదు. జిల్లాలలోకూడ నెన్నియో నిర్మాణకార్యములుకావలసియున్నవి. ఇట్టి అత్యవసరవిషయము లెన్నియో యుండ "ఆంధ్రభవన"ము సంకుచితకార్యమునకై తమ అమూల్యకాలమునువినియోగించి, ఇంతపైకము వసూలు చేయుట అవసరమా? కాన "ఆంధ్రభవన"ఆశయములేవియో వివరముగా తెలుపప్రార్థితులు.

ఇట్లు విధేయుడు
ఒక ఆంధ్రుడు.

తెనుగు సామెతలు

శ్రీ. బి. వేంకటశేషయ్యగారు.

[హైదరాబాదు రేడియోలో శ్రీ బిరుదు వేంకట శేషయ్య బి.ఏ.గారు వారు ఇటీవల ఇచ్చిన యుపన్యాసమును ప్రకటించుటకు అనుమతించిన రేడియో అధికారులకు మా కృతజ్ఞతలు. గో.ప]

ఇతరభాషలలోవలెనే, మనభాషలోకూడ వేలకొలది సామెతలు కుప్పతిప్పలుగా పడిఉన్నవి. కాని ఆంధ్రభాషలోని పెక్కు ఇతరవిషయాలల్లోలాగా, సామెతలవిషయంలోకూడ ఇంతవరకు ఎక్కువ పరిశ్రమ, పరిశోధనజరుగలేదు. ఎందువల్ల? మన దురదృష్టంవల్ల! మనవాళ్ళ పండితులకేమైన కరువా? సామెతలకేమైన కాటకమా! అన్నిటికన్న 'అల్లుడి నోట శనిఉన్నది' అంటారే "కలిగిన కర్మం; లేక దరిద్రం" అంటారే. దానికి మనమే సాక్ష్యం! ఔను! 'తెలుగుసామెత' లనుగూర్చి పరిశోధనలు సాగించడం, పుణ్యామా, పురుషార్థమా? అందులో స్వోత్ప్రజ్ఞ ఏమున్నదీ!" అని అనిపించి ఉంటుంది మనపండిత ప్రకాండులకు! అందుకే ఎవ్వరూ వాటిజోలికే పోయినవారు కారు!

తెలుగుసామెతలను ప్రథమతః ప్రోగుచేయుటకు ప్రయత్నించింది. సి. పి. బ్రౌనుదొరగారు, ఆపని 'గ్రుడ్డిఎద్దు చేలో బడ్డట్లు' చేసిన పనికాదా యనదగు! చక్కని ప్రవేశికంతో జతపరిచి అచ్చువేశారుమొదట! నూరుచెప్పినా, ఆయనది తప్పక భగీరథప్రయత్నమనే అనవలసివస్తుంది. ఆయనతర్వాత రెవరెండు జేకబ్‌దొరగారు, కష్టపడి చాల తెలుగుసామెతలకు సంపాదకత్వం వహించి, కొంత పరిశోధన దృష్టితో వ్యాఖ్యానించుటానికి కృషి సలిపారు. వారు ఒక్కొక్కదానికి వారుకూడ ఇంగ్లీషుతర్జుమాతో కొన్నిసామెతలు గ్రంథరూపంగా అచ్చువేశారు; కాని అందు వ్యాపారదృష్టియే గాని భాషాదృష్టి యెక్కువగా కానిపించదు. కాని వారు సామెత మొదట విదేశీయులహస్తగతాలై వాటిని స్వదేశీయులు కన్నెత్తి ఆయినా చూడలేదన్న అప్రతిష్ఠను మాత్రం కొంతవరకు తొలగించివేసినారు. పిదప, శ్రీ నండూరి బంగారయ్య, రాజాచలపతిరావుగారు కృషిచేసి, సుమారు ౩,౦౦౦ సామెతలను "ఆంధ్రలోకోక్తిచంద్రిక" అనే పేరుతో ముద్రించి ఆంధ్రలోకానికే సమర్పించి ధన్యులైనారు. కొంతకాలముపాటు "రెడ్డిరాణి" పత్రికా సంపాదకులుకూడ తమదృష్టికి సామెతలమీద ప్రసరింపజేసి "లోకోక్తిముక్తావళి" అనే శీర్షిక క్రింద అకారాదిక్రమంతో అప్పుడప్పుడుఇచ్చుచువచ్చినారు, అదిప్రత్యేకంగా గ్రంథరూపంతో బయలువెడలిందో లేదో, తెలియదు. కానిపైఅన్నిప్రయత్నాలకు మకుటాయమానంగా తెనాలి లక్ష్మీప్రెస్సువారు తెనుగుసామెతలను పదివేలదాక సేకరించి ఒకటి, రెండుసంపుటాల్లో, అచ్చొత్తించుచుండటం, మనఅదృష్టవశాత్తు సాగుతున్నదనటానికి సూచిస్తున్నది. పరిశోధనదృష్టితో వాటినిపరిశీలించి; వాటితత్త్వాన్ని వెలువరించటం, ఈనాటిభాషా పండితుల కర్తవ్యం.

ఇంతకూ "సామెతలంటే యేమిటి?" అనే ప్రశ్న సహజంగాఏర్పడుతుంది. సామెతలకే, సంస్కృతభాషలో "లోకోక్తులు, న్యాయములు" అనిన్ని, ఇంగ్లీషులో 'Aphorisms, Proverbs, Sayings, Maxims' అనిన్నీ, ఉర్దూలో "మహావిరా" అనిన్నీ అంటారు. సామెతలు లేకయే భాష భాషఅనిపించుకోదు కాబట్టి, ఆయాభాషలలో ఇట్లు వాటికి ఏదోఒకపేరు ఉండనే ఉంటుంది. తెనుగునమాత్రము వాటికిప్రసిద్ధంగా 'సామెతలు' అనే పేరుంది. సంస్కృతంతో ఆంధ్రమునకు గల సమీపబంధుత్వంవల్ల, "లోకోక్తు." అనే శబ్దం కూడ పండితలోకంలో ప్రచారంలో ఉంది.

విచారిస్తే, 'సామెత' అనేశబ్దం 'సామ్యతా' అను సంస్కృతపదంనుండి పుట్టినట్లు తెలుస్తుంది; నిఘంటువులుకూడా ఈవిషయాన్నే ఎలుకపరుస్తున్నాయి. ఈసామ్యతశబ్దము, ముఖ్యంగా ఆంధ్రులచే ఎక్కువగావాడబడే "ప్రాముఖ్యత, ప్రాధాన్యత, ప్రాశస్త్యతాదిగణంతో చేరుతుంది. 'సామ్యత' అంటే 'పోలిక' అన్నమాట, అందుకనే 'సామెత' అని చెప్పేచోట. 'సాదృశ్యము, సామ్యం' అనే తత్సమపర్యాయపదాలు కూడా ఉపయోగిస్తారు.

సామెతలకు తెనుగునుడికారంలో గొప్పస్థానముంది. ఇంగ్లీషులో సామెతలువేరు; నుడికారమువేరు. కానిమనభాషలో అట్లుకాదు. 'నుడికారం' అంటే ప్రధానంగా 'సామెత' లనే మన భాషాకోవిదుల ఊహ. దానికి తార్కాణంగా కొట్లున్నను, నుడికారంలో వాటికెంతస్థానమున్నదో మనకొంతవరకు గ్రహించవచ్చు. "నుడికారము సొంపెసలార భారతంపెట్లురచించితివ్ర?" అని, "అపురాణంబు మరితెనుగయ్యెనేని, పలుకునుడికారమున మించు గలిగెనేని" అనిన్ని, "ప్రౌఢపాకపు సంస్కృతభాషయందును, పలుకునుడికారమున ఆంధ్రభాషయందు" అనిన్ని, వ్రాసిన మనకవిశ్రేష్ఠుల వ్రాతల్లో ఈవిషయమేగోచరిస్తుంది. నుడికారం లోకవాడుకవల్ల స్థిరపడి భాషలో నిక్షిప్తమైన విలక్షణార్థస్ఫూర్తిగల పదాలవ్యవస్థ అవుతుంది. సాధారణంగా సామెతలుగూడ. భాషాదృష్టితో చూస్తే, భాషలో వాడుక స్థిరపడి, మార్పుపొందక, నిల్చిపోయిన భాషితాలు, వాక్యాలేకాబట్టి, నుడికారంక్రిందికే వస్తాయి.

'సామెత' అనేపదానికి పైచూపులకు 'సాదృశ్యం, పోలిక' అనే అర్థమే తోచినా, కొంచెము లోతుకుదిగి విచారిస్తే, అంతకంటె గంభీరార్థంకూడ ఉన్నట్లు తెలియవస్తుంది. దాన్నే 'లోకానుభవం' అనేమాటతో గ్రహించవచ్చు. "ఆవుచేలోమేస్తే దూడగట్టునమేస్తుందా?" అన్న సామెతలో ఉండవలసిన కొంటెతనం! ఇది యెవరైనా చిన్నవాండ్లు తెలియక పెద్దవాండ్లను చూచి, తప్పుత్రోవలో నడచినప్పుడు, సాధారణంగావాడబడుతుంది, ఇది అసలు ప్రస్తుతమైనవిషయం, కాని "ఆవుచేనిలో మేసినప్పుడు దూడ గట్టునమేయుపోవునా, ఆవునుచూచి, దూడకూడ చేనిలోనే మేయబోవడం" అప్రస్తుతవిషయం, కాని ఒకప్రస్తుతమైనవిషయంతో, ఒక అప్రస్తుతమైనవిషయాన్ని పోలికచేసిచెప్పి, దాన్నిజ్ఞాపకముచేసి, దానిద్వారా, కొంతనీతిని బోధించడమో, లేదా క్రొత్తఆనందరేఖను స్ఫురింపజేయడమో అనేవి, మన సాహిత్యమర్మజ్ఞులకు క్రొత్తవికావు. సూటిగాపైనదైన చెప్పినప్పుడు, నిఃమాడితే నిష్ఠురమేగదా? ప్రస్తుత విషయాన్ని ఉద్ఘాటించి చెప్పకతప్పదాయె! అందుచే ప్రస్తుతవిషయాన్నితీసికొని. దాన్నికొంతడొంక తిరుగుడుగా, ఏదిచిత్రసమ్మతంగానో, ఏకాంతాసమ్మతంగానో, చిన్నభాషితాలద్వారా, లేక చిన్నవాక్యాలద్వారా, వ్యక్తపరచడం, సామెతలయొక్క ఉద్దేశ్యం. అందుచే సామాన్యంగా సామెతలయొక్క వాచ్యార్థం ప్రథమంకాక, నాటిలక్ష్యార్థమో, వ్యంగ్యార్థమో, ప్రధానంగానిల్చి, కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది. నీతినిబోధించడమో, నూతనానందరేఖయొకటికల్పించడమో సామెతలకులక్ష్యమైతే, ఆసామెతలగన్నజాతియొక్క నీతిబోధకత్వసామర్థ్యమును, దానియుత్తమసభ్యతను, వాటిద్వారా వ్యక్తమౌనన్నమాటేగదా! అందుచే ఒకభాషలోనిసామెతలనుగూర్చి విచారించడమంటే! ఇక్కడ సూక్ష్మంగా సామెతలకును ఆంధ్రజీవితానికిగల సంబంధాన్ని అన్వేషిస్తాను, విపులంగా వ్రాయవలెనంటే పెద్దభారతమంత గ్రంథం అవుతుంది గనుక, ఈశ్వరుడుకటాక్షిస్తే, ఆపనిముందెప్పటికైనా చూస్తాను.

తెనుగుసామెతలను పరిశీలించిచూస్తే, ఆంధ్రజీవితం వివిధదృక్పథాలతో ప్రతిఫలిస్తుంది. గృహజీవితము కార్మికజీవితము, కళాజీవితము, ఆధ్యాత్మికజీవితము మొ॥ అన్నియు కొంతో, గొప్పో, మనోహరంగా ప్రవేశాన్నిపొందినై సామెతల్లో, "అందుపెత్తనము తంబళవారితనము" అన్నట్లున్నట్టును. "అందుబిడ్డలకన్నవారుఅయిన బిరుదాలను తెగగోసికోవాలట! "అందుదిబ్బకిత్తే గోడపట్టినట్లుమగవాడుబోంకితే తడికకట్టినట్లు!" "ఆడదానిచేతిఅరమ్ము, మగవానిచేత బిడ్డబ్రతుక"దన్నప్పుడు, అంద సత్యమేమోవటక? "ఆవుపాడియున్నాళ్ళు, ఐశ్వర్యంఉన్నాళ్లు, బంగారపాడియెన్నాళ్లు భాగ్యమెన్నాళ్ళు?" "అని గుర్తించారు." "ఇల్లేకైలాసం, వాకిలే వారణాసి, కడుపేకైలాసం" అనేది వెనకటి స్త్రీజీవితానికి ఉపలక్షకం! "కడవంతగుమ్మడికాయైనా, కత్తిపీటకులోకువేగదా; "పూలమ్ముచోట కట్టెలమ్మట" మనవారికిష్టము కాదు. "కడుపునిండినవానికి గారెలు చేదన్నమాట నిజమేగదా" "కోడలుగృహప్రవేశం, అత్త అగ్నిప్రవేశం" "కాకిపిల్ల కాకికిముద్దు." అన్నవిగృహజీవితాన్ని ఎంతోచక్కగా చిత్రించును. "కమ్మరఅవంలో ఎత్తడికుండలుండునా?" "కమ్మరివీధిలోసూదులమ్మబోయినట్లు" "పనిలేనిమంగలి పిల్లితలగొరిగినట్లు" "గొర్రెకొవ్వినదెల్లగొల్లవానికిమేలే" "బ్రాహ్మణులలోచిన్న, బెస్తలలోపెద్ద;" "చదువుకొన్నవానికంటే చాకలివాడుమేలు" "చేటుకా, పెళ్ళముపెట్టుమంటేపెట్టునా?" "ఊరిమీదపడితేబడినా, కరణంమీద కాసుపడదు." "రాజపంచకొంటే దెబ్బలకకొదువా!" "ఎల్లసెట్టిలెక్క, పటిలెక్క" 'ఏగాలికి ఆతెరచాపఎత్తవలెను.' 'రొట్టెమెత్తనైతే గజ్జుం మూడుకాళ్ళతోనడిచింది' వంటివి కార్మికజీవనానికి జ్ఞాపకాలు? 'సీరసింగరించె పరవ, పట్టణమంతా పాటుమయిగను' 'గోవులేని ఊళ్లు గొడ్డుగేదె శ్రీమహాలక్ష్మి;' 'వెలరకైయిన రాజీలు ప్రట్టునన్నట్లు' 'ప్రాంగి మొసలిచేసోయినా, మీ సామెతల సంపెంగసూసి యుట్టీని వంటలోని కళాజీవితాన్ని ప్రస్ఫుటించే సామెతలున్నవి. 'ఉచేతకానిఅచేతనుభవిచటం' 'పూజకొట్టినపురుషుడు' 'పుణ్యముకొద్దిపురుషుడు' 'బ్రహ్మరాసినవ్రాత తిరుగునా?' 'మనస్సునకు మనస్సేసాక్షి' వంటివి ఆధ్యాత్మిక జీవితాన్ని భావిస్తవి—ఇట్లా ప్రాంతీయపు సామెతలున్నవి— "పెన్నదాటితే పెనుమాన్ప్రసేన: కణుపుమల్లమాచారం, చప్పిడితిత్రోల, సాధ్యోపదేశసూత్రులు, వివచిని, కడపల్నాటిలనుండి భాషలలోభావానిబుగాప్రవేశించినవన్ని. "భక్తిలేనిపూజ పత్రిచేటు" అని కొలరాడుకుదాహరణలు; మాటలచేతనే తనమన్ననసినిచ్చురు, తప్పతెనుగువారు తమతప్పతెరుగద్వేటినవి.

తెనుగుసామెతలలో కవిత్వముంటుంది. సామెతలనన్నిటిని జాగ్రత్తగాపరిశీలించితే, శబ్దాలంకారాలు, అర్థాలంకారాలుకావలసినన్ని దొరుకుతవి—అర్థాలంకారాలు భావగాంభీర్యాన్ని ప్రకటింపగా శబ్దాలంకారాలు శ్రావ్యతను సమకూర్చిపెట్టి, సామెతలకు వింతసౌభాగ్యమును సంతరించుతున్నవి. యతిప్రాసములు అంత్యానుప్రాసాలు, మొ. సర్వసాధారణముగా గోచరిస్తవి. "ఇంటిదొంగను ఈశ్వరుడైనపట్టలేడు" దొంగకు నోరకినదేచాలు; దొంగిలపోతే మంగళం దొరికింది, దూడకుడిచాల్లా, మత్తలోదిగ్గాలా?" అనిపించుకున్నాఉన్నారుగాని, తమ్ముకు తమ్ములుతేరు" "ఈగకుదలి, పాముకుబలిపుట్టలు" వంటివి లక్షణలక్షలు? సామెతలలోని వాక్యవిన్యాసంలోని సొగసు, కూర్పు, కర్కశత, మార్దవము, పొదిమాటలతో చెప్పరానివి. అవిభావనలో తరచితరచి ఆనందమనుభవింపవలసిందేగాని వేరుకాదు. ఆంధ్రులందరు సామెతలంటే ఏమోగా నిర్లక్ష్యముచేయక, తమకుతెలిసినవన్ని, ప్రోగుచేసి, ఆసువాండ్లవద్దకు అడిగి వసతికొన్నిజమచేసి, దయచేసి పత్రికకు పంపించడమో, గ్రంథరూపమున ప్రచురించడమో జరిపితే, పరిశోధకులకు ఎంతో సాయమవుతుంది. సామెతలతత్త్వము ఒక్కొక్క ప్రాంతాన్నిబట్టి, అచ్చటి జీవితపద్ధతినిబట్టి ఉంటుంది. పరిశోధనాలు అన్నిప్రాంతాలకుపోయి వెదకాలనే అవసరంలేకుండా, ఆంధ్రులెక్కడివారు అక్కడ పుణ్యం కట్టుకుంటే, చాల బాగుంటుంది.

— —

హైదరాబాదునగరంలో ఫసలీకొత్తసంవత్సరము నాడు గౌ॥ గులాంమహమ్మదు పైనాన్సుమంత్రిగారిఅధ్యక్షతతో సభజరిగెను పలువురుపన్యసించిరి. శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ఉపన్యసించుచు ఈసంవత్సరం బజెటులో అధ్యక్షులన్నట్లు నిర్మాణకార్యానికి ద్రవ్యంబాగాప్రత్యేకించినారు. కాని అదిసరిగా వినియోగమయ్యేదే సంశయంఅనిఅనిరి. తర్వాతఅక్బరఖాన్ బారిష్టరుగారు మహానీయసభా ప్రభువునకు ప్రజలఅచంచలభక్తిని వెల్లడించుచు తీర్మానం ప్రవేశపెట్టిరి సభ్యులుగౌరవముతో నిలుచుండి తీర్మానాన్ని అంగీకరించిరి.

ఇండియాలో జపాను పక్షపు భారతీయ గూఢ చారులకు ఉరి

మలయాలో ఉంటుండేనటువంటి భారతీయులు ఇటలీవారు జపానీయులచే ఇండియాకు గూఢచారులుగా పంపించబడిరి. వారలు శత్రువుల పక్షమున వచ్చినవారలను కారణముచే అందుకు సంబంధించిన అర్జీలెన్నున్నవనుటంచి ఆనలుగురికిని ఉరిశిక్ష విధించబడినట్లు ఇండియా ప్రభుత్వమువారి అక్టోబరు ౯వ తేదినాటి ఒక ప్రకటనలో తెలుపబడినది. ఈ కేసును హైకోర్టుజడ్జిగారొకరు పునర్విమర్శ గావించి ఆతీర్పును ఖచ్చితముగా ఖరారుచేసిరి. ఆశిక్షలమలు చేయబడినది. ఆనలుగురును కొందరుప్రజలు చెప్పిన సమాచారమునుబట్టి అరెస్టు చేయబడిరి. వారలు జపానీయులనుండి డబ్బుతీసికొనిరి. వారలు [illegible] తమ దుర్వ్యాపారమును సాగించదలచిరి. అందుకై వారీశిక్షననుభవించినారు.

జయప్రకాశ నారాయణగారి అరెస్టు

బీహారురాష్ట్రీపువాస్తవ్యుడును కాంగ్రెసు సోషలిస్టు నాయకుడునునగు జయప్రకాశ నారాయణగారు పంజాబులో అరెస్టుచేయబడినారు. వారిని అరెస్టు చేయుటకై ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించిన బహుమానము వేరేయుండ బీహారు ప్రభుత్వము వారును రూ ౧౦౦౦౦లు బహుమతిని ప్రకటించిరి.

అంతర్జాతీయ సమస్యలను గూర్చి బెర్నార్డుషాగారి అభిప్రాయాలు

"హిందు" పత్రికయొక్క ప్రతినిధి జార్జిబెర్నార్డుషాగారిని చూచి నేటికొన్ని అంతర్జాతీయ సమస్యలనుగురించి ప్రశ్నించెను. అందులో చర్చిలు, రూజ్వెల్టు, స్టాలినుగారలు కలిసి ఆలోచించుటకు ఏర్పాటు చేయబడుచున్న సమావేశమునుగురించి షాగారిట్లు చెప్పిరి: "అదొక పెద్ద ప్రహసనముగా నుండును. అంతకుమించి ఏమి గాకుండగలదో తెలియగలదు. హిట్లరునోడించవలెనను నిశ్చయము ఈ ముగ్గురికిని సమానముగానున్నది కాబట్టి, ఈ ముగ్గురుముఖ్యులు ఒకటైనను, చర్చిలు, రూజ్వెల్టుగారలు స్టాలినుగారితమతో చేర్చుకొనబోవుచున్నారు. స్టాలినుయొక్క అనుభవము, విశ్వాసము వేరు. అందుచేతనతను రూజ్వెల్టువాలునితో సమానము, చర్చిలు ప్రాతకాలపు మనుష్యునితో సమానము"

యుద్ధానంతరము జర్మనీయొక్క గతి ఏమికావచ్చుననిఅడుగగా షాగారు అదింగ్లాండులోకంటె చాలతక్కువకఠినముగానుండవచ్చుననిరి. "రాబోవు ఇరువదేండ్ల జర్మనీతలపైకెక్కి కూర్చొనుటకంటె, దానిని మంచిఆరోగ్యస్థితిలోనుంచవలెను యుద్ధభూమిలో పట్టుకొనిన జర్మనుసైనికుని ఆస్పత్రికిగొనిపోయి అతనివిషయమై మనవారిలో ఎవరికైనా గాయముతగిలితే ఎంతశ్రద్ధవహింతురో అంతేశ్రద్ధవహించవలెను. మనముగతయుద్ధములోనే జర్మనీయెడ ఇట్లు ప్రవర్తించియున్నచో, మళ్లీ యుద్ధమేజరిగియుండేదికాదు. హిట్లరిప్పటికిన్ని నిరుపద్రవకారి యగు చిత్రకారుడుగనో శిల్పిగనో యుండెడివాడు కాని మనమట్లు చేయక జర్మనీపీడగానేదానిని [illegible] తొక్కుచుండ ఊరకుంటిమి ఇప్పుడు వసపోయినారేకాదు [illegible]"

బ్రిటిష్ అమెరికాలపై గెలుపునుగూర్చి అమెరికాలో హార్వర్డువిశ్వవిద్యాలయమునందు చర్చిలుగారు చెప్పినదానిలో ఏమియులేదని షాగారి అభిప్రాయము. అట్లాంటిక్ చార్టరు, [illegible] ఇటువంటి [illegible] ఉపన్యాసములు [illegible] వచ్చుననిషాగారు చెప్పిరి.

యుద్ధానంతరము [illegible]

చిన్నరాజ్యాలప్రభుత్వములు యుద్ధానంతరము ఏమిచేయవలెనని అడిగినప్రశ్నకు షాగారు "నాకు తెలియదు [illegible]" అనిచెప్పిరి.

బట్టలధరల తగ్గుదల

బొంబాయి, అక్టోబరు ౭

ప్రతికంట్రోలుసమితియొక్క అధ్యక్షుడగు కృష్ణరాజ యం. డి. ఠాకర్సేగారు నేడిక్కడ పత్రికలప్రతినిధులతో సంభాషణయందు ప్రజలకు కనీసముతూటికి [illegible] తగ్గినధరలకు బట్టలలభించునట్లు చేయబడునని అనాయమిచ్చిరి.

మైసూరు అసెంబ్లీనుండి కాంగ్రెసువారల నిర్గమనము

మైసూరుశాసనసభయగు అసెంబ్లీసభ అక్టోబరు ౫వ తేదినాటి సమావేశమైనప్పుడు అధ్యక్షుడగు దివాను ఉపన్యసించుటకు ప్రారంభించగానే సభనుండి కాంగ్రెసుపార్టీకి చెందిన సభ్యులు తమపార్టీ నాయకుని అసెంబ్లీసమావేశము శాసనరీతిగా ప్రారంభమగుటకు పూర్వము మాట్లాడనీయలేదను ఆగ్రహమును సూచించుటకై బయటికివెళ్లిపోయిరి.

సింధులో ఆర్యసమాజపు ఊరేగింపు నిషేధము

సింధురాష్ట్రీయములో హైదరాబాదు పట్టణమునందలి జిల్లాధికారులు అక్టోబరు ౬వ తేదిన రాములీల ఊరేగింపును, ఆర్యసమాజమువారి దసరా ఊరేగింపును నిషేధించినట్లు కరాచీలో "అసోసియేటెడ్ ప్రెస్"వారికి తెలిసినది.

విజయానికై పట్టుదల ఎక్కువను ఖ్యము

జర్మనులకు హిట్లరు ప్రోత్సాహము

జర్మనీనగరంలో అక్టోబరు ౬వ తేదిన హిట్లరు నాజీపక్షీయుల సమావేశమునందు యుద్ధములో జరిగినఘట్టములను, ఇపుడు యుద్ధము ఏఘట్టములోనున్నదియును, నాజీనాయకులయెదుట విశదముగా వివరణచేసి, ఇప్పటిలో విన్నతిక్కైన యుద్ధములన్నిటికిని తానే యీ యుద్ధమునకును హెచ్చుటలు, ప్రతిష్ఠ భంగములు కలుగుచుండునేయుండుచును, కాని ఆ యుద్ధములు [illegible] నను గెలిచి తీరవలెనను సంకల్పబలముకూడ విజయమునకు చాలముఖ్యమనియు, అట్టిసంకల్పబలము లేనిచో కేవలము ఆయుధములు గాని ఏమియు చేయజాలవని యు, యుద్ధభూమిలో పోరాడు జర్మనులకును, జర్మనీలో జర్మనుప్రజలకును ఇట్టిసంకల్పబలమున్నచో, జర్మనీకి గొప్పవిజయము కలుగగలదనియు చెప్పిరి.

సైనికాధికారులు ఒకరొందరును, కొందరు శకులును ముందుగా ఉపన్యసించినతర్వాత, జర్మను ముఖ్య ప్రధానాధికారియగు హిట్లరు ఉపన్యసించుచు జర్మనుప్రజలలో ఓడిపోదుమేమోయను భయమున్నదని, ఎక్కడైనప్పటికైనను అట్టిభయమును చూపినచో తక్కిన జర్మనులంత కీతగినట్లు బుద్ధిచెప్పుటకై అతని ప్రాణములు బలియగుననియు జర్మనులలో విశ్వాసఘాతకులను కొందరినితయారుచేసికొని జర్మనీనిఓడించుటకు శత్రువులు చేయు ప్రయత్నములన్నియు భగ్నములు కాగలవనియు చెప్పెను.

కొత్తజర్మను భయంకరపు యూబోట్లు

అమెరికాఖండములో బ్రెజిలుదేశపునౌకయొకటి రియోడిజానీరో నగరమునుండి పెర్నాంబూకోకు పోవుచుండగా దానిపై జర్మను యూబోటు ఒకటి సాంఫ్రాన్సిస్కోనది సముద్రములో కలియుచోటికి వెలుపల మరతుపాకులప్రయోగించెను. ఆదెబ్బతో ఆబ్రెజిలునౌకలోని కొందరు ప్రయాణికులు గాయములను పొందిరి. జర్మను యూబోటు దెబ్బలను తప్పించుకొనుటకై ఆనౌక గట్టువైపు పోవుచుండినపుడుకూడ జర్మను యూబోటు వెంటబడి తిరిగి మరతుపాకులను ప్రయోగించెను. అందువల్ల ఆగట్టుననుండినవారు ఆఓడలలోని వారలను రక్షించుటకై పోగా గట్టుననుండినవారలలో కూడ ఆనేకులు హతులైరి.

…

సముద్రములో ముంచివేయబడిన మిత్రమండలి వాణిజ్యనౌకలనుండి తప్పించుకొని బ్రతికినవారలు జర్మను యూబోట్లు క్రొత్త భయంకరమైన టార్పెడోలనుపయోగించుచున్నట్లు తెలుపుచున్నారు. యూబోట్లు క్రొత్తఆయుధముతో అట్లాంటికు సముద్రమున ప్రవేశించినవని వారనుచున్నారు. పోయిన నాలుగు నెలలలో జరిగిన మొదటి పెద్ద యూబోటు పోరాటములో తప్పించుకొని బ్రతికినవారు నూరుమందికిపైగా [illegible]. వారు మిత్రమండలి నౌకలపై యూబోటుల గుంపులు [illegible] వెంటబడి వేటాడి [illegible] కొట్టినవని చెప్పుచున్నారు. ఈ పోరాటములో సుమారు [illegible] మిత్రమండలి నౌకలు నష్టములైనవి.

పెద్ద బ్రిటిషునౌక ముంచివేయబడుట

సెరాలియోన పెద్ద బ్రిటిషు ప్రయాణీకుల నౌక సందలకొలది ప్రయాణికులనెక్కించుకొని ఇంగ్లాండునుండి కేపుటౌనుకుపోవుచుండగా పోయిన నవంబరులో సముద్రములో ముంచివేయబడినదని బ్రిటిషు నౌకాధికారులు అక్టోబరు ౬వ తేదిన ప్రకటించినారు. ఆనౌకలో [illegible] ఎవరెవరు తప్పించుకొని [illegible] తెలియుటలేదు. అయితే పలువురు [illegible] ప్రాణములనుగోల్పోయియుందురని ఊహించుచున్నారు. చాలా కుటుంబములు నాశనమైనవి.

జర్మనులు తాము ఆనౌకను టార్పెడోదెబ్బతో ముంచివేసితిమనుచున్నారు. ఉత్తరఅట్లాంటిక్ సముద్రములో ముంచివేసిరట. అప్పుడు సముద్రములో పెద్దతుపాను [illegible]. అందువల్ల ప్రయాణికులను కొందరిని రక్షించుటకు సాధ్యముకాకపోయెనట.

కుమారప్పగారికి రెండేండ్లఖైదు

వర్ధా, సెప్టెంబరు ౩౦

వర్ధా జిల్లామేజిస్ట్రేటు అఖిలభారత గ్రామపరిశ్రమసంఘముయొక్క కార్యదర్శి యగు జె. సి. కుమారప్పగారికి రెండేండ్ల కఠినకారాగారవాసమును విధించిరి. పటేలు, బోసు, [illegible] అనువారలకు [illegible] విధించిరి.

"గ్రామోద్యోగ" పత్రికయొక్క డిసెంబరు సంచికలో "రొట్టెలకు [illegible]" అను శీర్షిక క్రింద వ్రాసియుండిన వ్యాసముగురించి వీరలపై అభియోగము తేబడియుండెను.

ప్రజాభిప్రాయము

(PUBLIC OPINION)

పురాతనగ్రీకు దేశమునందలి నగర రాష్ట్రములనాటినుండి ప్రజాపరిపాలనాభిప్రాయములన్నిప్పటికి నేమన మనముచూచుచున్న దానిస్వరూపమును "డెమోక్రసీ" అనునదము వాస్తవములో కర్త. అతనిదే సర్వసమ్మతము నేమతము. ఈసర్వసమ్మతతత్వమే నేను ప్రాముఖ్యతవహించి, శాసనములు నిర్మించుటయందు, అధికసంఖ్యాసమ్మతముల ననుసరించి నిర్ణయముచేయబడుచున్నది.

అధికసంఖ్యా సమ్మతముకంటె కూడ ప్రతిదేశములోను ముఖ్యమైనది ప్రజాభిప్రాయము ఎందువల్లనగా ఎన్నిశాసనములైనను ప్రజాభిప్రాయానుకూల్యము, అనగా సర్వజనసమ్మతిలేనిది కొనసాగవు. ఉదాహరణార్థము, [illegible] ఎన్నిశాసనములుచేసినను ప్రజాభిప్రాయము తోడుకానప్పుడు అమలుచేయవు.

ఆదేశాదికిగా, జగతాలమార్పు తనము, విగ్రహకళ్యాణాలు చట్టములననుసరించి దండనార్హములే, అవిచాలాభయంకరమైనవేకాని, ప్రజాశాంతికి భంగకరములు, అయినప్పటికిని అవిజరుగుచునేయున్నవి. కారణమేమి? ఆటి నమునకు ప్రజాభిప్రాయశక్తి తక్కువగాయున్నదన్నమాట. మీలో ప్రతివ్యక్తికి అభిప్రాయమిచ్చుశక్తియున్నది

ప్రజాశాంతిరక్షణకై, విధ్వంసకృత్యాలనరికట్టు పయత్నమునందు ప్రజాభిప్రాయమును బలపరచుట [illegible]. కనుక అట్టివిషయమునందు సహకరించి పరస్పరము [illegible] తోడ్పడుడి!!

హైదరాబాదు ప్రజాక్షేమ సంఘము

Office of the
Hyderabad Dominions PUBLIC SECURITY COMMITTEE

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు ,, 3-10-0 ,,
బ్రిటిషిండియాలో సంవత్సరంచందా 7 కల్దారు
విడి ప్రతి 0-1-3
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM
— FOR —
ADVERTISFMENT

Volu 18 — No44 | Published on everv Monday and Thursdav Hyderabad Dn | 14 10 1948

సేయుబియ్యం రేండున్నర

కలకత్తాలో బియ్యం దొరుకుట లేదు. చాలా కొరటన్నవి మూతపడినవి. ఎంతపైకమిచ్చినా బియ్యము బాకాలోను చుట్టుపట్టు ప్రదేశాలలోను దొరకుటలేదు. సేయుబియ్యానికి రెండుశేరూపాయిల ఎనిమిదణాలైనా ఇస్తామయ్యాలని భంగపడినా అమ్మేవారు కానరారు.

చక్కెరకర్మాగారములు

హై. నగరములో చక్కెర కూపనులు పోస్టు ... సాయంత్రము రెండున్నరనుండి ... ఇస్తురు. ... క్రొత్తకార్డుల ... పెట్టుకోవలెను.

*

బీదలబట్టలకు కూపనులు (సెలవుచిట్టీలు) కలవారికే ఇవ్వబడుచుండిరి. ఇకముందు అందరికిన్ని ఇస్తురు ... తీసుకొనవచ్చును.

*

... హ్యాసుసూనె సెలవుచిట్టీలు ఏ.అల్.పి.బ్యాడియ్యగలరు.

*

ఆయవ్యయ పట్టీవిశేషాలు

హైద్రాబాదు ప్రభుత్వమువారి ఆదాయము 16 కోట్ల అంచెనావడినది. వ్యయం ఇంచుమించు అంతే. గతసంవత్సరం కంటే 3 దున్నరకోట్లకైగా ఆదాయంవచ్చినా దానినంతా యుద్ధంలోవినియోగించెను. విద్యకుగాను గతంకంటే రెండుకోట్లరూపాయిలు ఎక్కువ ఇచ్చినారు. అందుచేత 1100 పిల్లలబడులు (పాఠశాలలు) ఎక్కువగా ఏర్పాటుచేస్తారు (ప్రైమరీబళ్ళపంతుళ్ళ జీతాలు ఎక్కుస్తారు. 3 పిల్లల బాలికల మాధ్యమిక ములను ఉన్నతశాలలుగా చేస్తారు. ఆనూతన మాధ్యమికాలు ఏర్పాటగునువర్తినిలో ఒక సేద్యంబడి పెడుతారు, క్రొత్త పరిశ్రమపాఠశాలలు పెట్టుతారు. ప్రజాహారశాలలకు (ఖాస్గీలకు) సహాయంవచ్చింతురు. 10 హాస్టళ్ళ స్థాపింతురు. కొన్ని బళ్ళలో పిల్లలకు పాలిత్తురు. వైద్యానికిగాను 10 లక్షలు ఎక్కువిచ్చినారు. వైద్యసౌకర్యాలు ఎక్కువగాచేయునురు రోడ్లను 50 లక్షలు ఎక్కువ నిజాంసాగరులో జలవిద్యుత్తు శాలకుల 20 లక్షలు ఇత్తురు. సర్ హైదరీగారి మూడేండ్ల పట్టుగుత్తా బడెటులో పక్షూయిన్న అగుటచేత ఆదిరద్దు చేయబడినది.

యుద్ధానంతరం కావలసిన అభివృద్ధికి ఒకశాఖ ఏర్పాటైనది. దానికి 3 కోట్ల నిలువనిధి ఏర్పాటైనది.

రైతులకుసరుము ఉప్పు పనిముట్లకు దొరుకుటలేదు. అందుచేత ఎక్కువపండించేందునా దానికి సహాయపడుటకు బ్రిటిషు ప్రభుత్వాన్ని కోరి ఇనుము తెప్పించి రైతులకు అగ్గువధరకు ఇవ్వదలచినారు.

తేయాకు కథ 1

డార్జిలింగు ప్రాంతమున తేయాకు విత్తనములు నాటుట.

ప్రప్రథమమున...

సేద్యము చేయబడు ఇతర మొక్కలవలెనే తేయాకు దుబ్బులుకూడ, జాగ్రత్తగా ప్రత్యేకించబడిన విత్తనముల నుండి పెంచబడును.

చక్కగా సంరక్షింపబడిన నారుమడులలో విత్తనము లొక టొకటిగా నాటబడి, వీనినుండి మొలచు మొక్కలు, లేతఆకు తొడగుటకు మానుకొనుచున్న దుబ్బులస్థాన మాక్రమించును.

భారత దేశపు పర్వతప్రాంతమందలి సారవంతమైన భూమిలో అను మోలవాతావరణమున విత్తులు మొలచి త్వరలో మొక్కలై...... తోటయందలి బహిరంగ ప్రాంతములలో నాటుటకు యోగ్యమగును.

మూడు లగాయతు అయిదుసంవత్సరముల కాలములో ఈదుబ్బులు ఆకుగిల్లుటకు యోగ్యమై, అటుపిమ్మట త్వరలోనే మా అసంఖ్యాకములైన డిపోలకు తాజాఅయిన రుచ్యమగు తేయాకు అందజేయును.

పొగాకు పన్ను

హైద్రాబాదు రాష్ట్రములోని పొగాకుకు ఈ క్రిందివిధముగా పన్ను తగిలించినారు.

వర్జినియాసిగరేటు పొగాకుపై 1 పౌనుపై 2-0-0
బీడీపొగాకు 1 పౌనుపై 8 అణాలు.
చుట్టపొగాకు ,, 0-2-8
దేశీపొగాకు సిగరెట్లకు 1 పౌనుపై 0-8-0
,, నశ్యం ,,
జర్దా ,, 0-1-0

* *

సికింద్రాబాదునుండి బంగారు వెండి బ్రిటిషిండియాకు తీసుకొనిపోవువారికి 3 నెలల శిక్ష విధింతురని ప్రకటింపబడినది. అదేవిధముగా 30 తులాలకన్న ఎక్కువరూపాయిలు ఎవరున్నూ తీసుకొనిపోగూడదు.

* *

ఋణపరిష్కారసంఘం లోగడ ఉండినకాలంకో హై. ప్రభుత్వమువారు మరిమూడేండ్లకాలము పెంచినారు.

* *

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ స్థాయీసంఘసభ సమావేశము 16, 17 తేదీలలో శుక్ర శనివారము హనుమకొండ [వరంగల్ జిల్లా] యందు జరుగును. కావున సభ్యులందరువిచ్చేయ ప్రార్థితులు.

ఈసభలో ప్రవేశపెట్టదలచిన తీర్మానములను 16వ తేదీ 13వరకు కార్యాలయమునకు అందజేసిన కార్యక్రమములో చేర్చబడును.

... ...

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ కార్యకారిణీ సభ సమావేశము 15వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 1 గంటలకు సుల్తాన్ బజారులోవున్న స్థాయిసంఘకార్యాలయమున జరుగును. కావున సభ్యులందరువిచ్చేయ ప్రార్థితులు.

మ. రామచంద్రరావు
కార్యదర్శి

... ...

అత్రాఫుబల్దాజిల్లా కార్యకారిణీసభ సమావేశము 16వతేదీ శనివారం సాయంత్రము 3 గంటలకు కార్యదర్శిగారిగృహము పీలుఖానాయందు జరుగును. కావున సభ్యులందరువిచ్చేయ ప్రార్థితులు.

మ. చెన్నారెడ్డి.
కార్యదర్శి,

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B. L.